సాక్షి కాకినాడ

మంగళవారం । 18 । ఏప్రిల్ । 2023



ఇక మూల్యఅంకం


ఈ నెల మూడో తేదీ నుంచి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు శనివారం నిర్వహించిన సోషల్ స్టడీస్‌తో ప్రశాంతంగా ముగిసాయి. - 8లో▸




జైలు పక్షులే తోడు దొంగలు

కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగల్ని పోలీసులు అరెస్టు చేశారు. - 8లో▸

డెల్టాలకు నీరు విడుదల



ధవళేశ్వరం: గోదావరి డెల్టా కాలువలకు సోమవారం యధావిధిగా నీటిని విడుదల చేశారు. మూడు డెల్టాకు 4,850క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.



న్యూస్‌రీల్

అనంత శేషగిరికి బంగారు నంది అవార్డు..



వాస్తు శాస్త్రంలో బంగారు నంది అవార్డు అందుకుంటున్న అనంత శేషగిరి

తుని: తాను హైదరాబాద్‌లో బంగారు నంది అవార్డు అందుకున్నట్టు పట్టణానికి చెందిన (ఆరా, ఎనర్జీ వాస్తు, హెల్త్ ఇంజినీర్) డాక్టర్ ఈమని అనంతశేషగిరి సోమవారం ప్రకటనలో ఆయన తెలిపారు. సికింద్రాబాద్ హరిహర కళాభవన్‌లో జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చైర్మన్ వీఆర్.శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ కళలు, సంస్కృతిలో ప్రతిభ చూపిన పలువురిని బంగారు నంది అవార్డులతో సత్కరించారు. వాస్తు శాస్త్రంలో ప్రావీణ్యం చూపిన ఆనంత శేషగిరికి బంగారు నంది అవార్డును ఏసీపీ రామదాసు తేజోవతు, దైవజ్ఞశర్మలు అందజేశారు. ముఖ్య అతిథులుగా ఏపీ తెలుగు అకాడమి చైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీ పార్వతి, తెలంగాణ రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్, సముద్రాల వేణుగోపాలచారి, సినీ హీరో కిరణ్ పాల్గొన్నారని అనంతశేషగిరి వివరించారు.

జిల్లా స్థాయి 'స్పందన'కు 312 అర్జీలు



స్పందనలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

కాకినాడ సిటీ: ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'స్పందన'కు వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో స్పందన కార్యక్రమం జరిగింది. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో కె.శ్రీధర్‌రెడ్డి, జెడ్పీ సీఈఓ ఎన్‌వీవీ సత్యనారాయణ, బీసీ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీలు ఎస్‌వీఎస్ సుబ్బలక్ష్మి, డీఎస్ సునీత, డీఎం సివిల్ సప్లయిస్ డీఎం డి.పుష్పమణిలతో కలసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి, అవకాశాలు, భూ వివాదాలు తదితర అంశాలకు సంబంధించి మొత్తం 312 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహిస్తున్న స్పందనకు అందిన అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా, కలెక్టరేట్ వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి పథకాల శుభ్రతకు స్పెషల్ డ్రైవ్

కాకినాడ సిటీ: జిల్లాలోని అన్ని పంచాయతీల్లో పీడబ్ల్యూఎస్, సీపీడబ్ల్యూఎస్ తాగునీటి పథకాల్లో మంగళవారం నాడు నూరుశాతం శుభ్రం చేసే స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. ఈవోపీఆర్డీలు, డివిజనల్ పంచాయతీ అధికారులు ఈ క్లీనింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించాలన్నారు. ఫోటోలను డీపీవో కార్యాలయపు మెయిల్‌కు పంపాలని ఆదేశించారు.

కోవిడ్‌తో ఇద్దరు యువకులు మృతి

కాకినాడ క్రైం: కాకినాడ జీజీహెచ్‌లో కోవిడ్ సోకి చికిత్స పొందుతున్న ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు. వై.రామవరానికి చెందిన 21 ఏళ్ల ప్రసాద్‌తో పాటు, పెనికేరుకు చెందిన 26 ఏళ్ల సందీప్ కోవిడ్ చికిత్స పొందుతూ మృతి చెందారు. వీరిలో ప్రసాద్ కోవిడ్ అనుబంధ వైరల్ నిమోనియాకు గురికాగా, సందీప్ కోవిడ్ సోకి మళ్లీ ఆర్గాన్ ఫెయిల్యూర్‌కు గురై మృత్యువాత పడ్డాడు. బాధితులిద్దరూ జీజీహెచ్‌లోని కోవిడ్ ప్రత్యేక వార్డులో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు.

పాపాల భైరవులు..!

- పాల సేపునకు ప్రమాదకర ఇంజెక్షన్ల వాడకం
- ఆక్సిటోసిన్‌తో అనర్థమంటున్న పశు వైద్యులు
- పశువుతో పాటు ఆ పాలు తాగే వారికీ ప్రమాదం
- ఈ తరహా ఇంజెక్షన్లు వాడవద్దంటూ పశువైద్యుల హెచ్చరిక



పిఠాపురం: తెల్లనివన్నీ పాలు కాదు అంటుంటారు. అది నిజమనిపించేలా వ్యవహరిస్తున్నారు కొందరు పాల వ్యాపారులు.. డైరీ ఫాం యజమానులు. పాల ఉత్పత్తి పెరిగేందుకు ప్రమాదకర పాలసేపు ఇంజెక్షన్లు వాడుతూ వీరు ఆందోళన కలిగిస్తున్నారు. ఈ ఇంజెక్షన్ల వినియోగంతో పాల సేపుతో పాటు పాల దిగుబడి పెరుగుతుంది. పాల శాతం ఎంత పెరుగుతుందో దాని కంటే రెట్టింపు ప్రమాదం కూడా పొంచి ఉందని పశువైద్యులు రైతులకు సూచిస్తున్నారు. రైతులను మభ్య పెట్టి కొందరు ప్రైవేటు వ్యాపారులు ఈ ఇంజెక్షన్లను విచ్చలవిడిగా అమ్మడంతో పాటు వినియోగిస్తున్నారు. ఆక్సిటోసిన్ అనే ఉత్ప్రేరక ఇంజెక్షన్‌ను వాడడం వల్ల పశువుతో పాటు పాలు తాగే వారికి కూడా ప్రమాదకరమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పాలు కల్తీ చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పశుసంవర్ధకశాఖాధికారులతో పాటు ఆహార తనిఖీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఈనేపథ్యంలో ఆక్సిటోసిన్ ఇంజెక్షన్ వాడుతున్న వారిపై నిఘా పెట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

ఇంజెక్షన్ ఎప్పుడు వాడతారు

పాడి పశువులు ఈనే సమయంలో ప్రమాదకరంగా మారి ఈనలేనప్పుడు, పొదుగు వాపులో పాలు రానప్పుడు, పశువు ఈనిన తర్వాత మాయ వేయలేనప్పుడు , మొయ్యను సరిదిద్దడానికి ఆక్సిటోసిన్ వాడుతుంటారు. ఈ ఆక్సిటోసిన్ అనే హార్మోన్‌ను 1953లో కృత్రిమంగా తయారు చేసి వాడేవారు. ఈ ఇంజెక్షన్ రెండు నుంచి ఆరు నిమిషాలు రక్తంలో ప్రవించి జీవక్రియ జరుగుతుంది. తద్వారా పాలు సేపునకు రావడంతో పాటు ఎక్కువగా పాలు ప్రవిస్తాయి.

జిల్లాలో పాడి పశువులు

ఆవులు :	76502
గేదెలు :	2.82,273
పాల ఉత్పత్తి :	33474 లీటర్లు (రోజుకు)





దీనివల్ల నష్టాలు

ఆక్సిటోసిన్ వాడటం వల్ల లాభాల కంటే నష్టాలే ఎక్కువ. ఇది ఒక హార్మోన్. దీనిని రోజూ వాడటం వలన పశువుల్లో పునరుత్పత్తి సమస్యలు తలెత్తుతాయి. పశువు ఎదకు వచ్చినా చూలు నిలబడక పోవటం, తిరిగి ఎక్కువ సార్లు పొర్లడం, గర్భస్రావం జరగడం వంటి దుష్పరిణామాలు ఎదురవుతాయి. ఈ హార్మోన్ స్రవించిన పాలు తాగడం వల్ల మనుషుల్లోను దుష్పరిణామాలు అధికంగా తలెత్తుతాయి. ముఖ్యంగా పిల్లల్లో వినికిడి, దృష్టి లోపాలు వస్తుంటాయి. శరీరం నుంచి శక్తి నశించి తొందరగా అలసటకు గురవుతారు. చంటి పిల్లలపై ఇది ఎక్కువ ప్రభావం చూపుతుంది. బాలింతల్లో హైపర్ సెన్సిటివ్ రియాక్షన్ రావచ్చు. ఆడ పిల్లల్లో ఈ హార్మోన్ ఉన్న పాలు తాగడం వల్ల చిన్న వయసులోనే ప్రౌఢ దశకు చేరతారు.

ఈ ఇంజెక్షన్‌ను 1960లో ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ టూ యానిమల్స్‌చట్టం-1960 కింద ప్రభుత్వం నిషేధించింది. అయినప్పటికీ కొందరు వ్యాపారులు వీటిని వాడుతున్నారు. అంతే కాదు రైతులకు సరఫరా చేస్తున్నారు.

ఇలా చేస్తే ఇంజెక్షన్‌తో పని లేదు



పశువులకు మేపులో పౌష్టిక దాణాలు, ఖనిజ లవణాలున్న మేతను అందించడం ద్వారా పాల ఉత్పత్తి పెంచుకోవచ్చు. దీనివల్ల పశువులు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. రోగాలు దరిచేరవు. అజోల్లా వంటి ఆరోగ్యకరమైన మేతలు ఇప్పుడు అందుబాటులోకి వచ్చాయి. వాటిని రైతులే స్వయంగా తయారు చేసుకోవచ్చు. ఖర్చు తగ్గడంతో పాటు ఆదాయం పెరుగుతుంది. పశువుల ఆరోగ్యమూ మెరుగు పడుతుంది. అనేక ప్రాంతాల్లో దూడల పోషణ ఆరోగ్యంపై శ్రద్ధ చూపడంలేదు. ఫలితంగా 30 శాతం దూడలు చనిపోతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో దూడ లేక పోతే పశువు పాలు ఇవ్వదు. పశువులకు అలవాటు చేసిన ప్రకారం పాల సేపు అనేది వస్తుంది. ముందుగా దూడను తాగించి తరువాత పాలు తీస్తే అదే అలవాటు అవుతుంది. దూడ లేకపోతే పాలు సేపునకు రావు. అలా కాకుండా ముందుగా పాల గిన్నెల శబ్దాలు అలవాటు చేయడంతో పాటు పితికిన తరువాత దూడలకు పాలు వదలాలి. అలా చేస్తే దూడలేకపోయినా పశువులు పాల సేపునకు వస్తాయి.

– ఎస్ సూర్యప్రకాశరావు,
జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి.

డీఎంఎఫ్ పనులు వేగవంతం చేయండి

అధికారులకు కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశం



జిల్లా ఖనిజ ఫౌండేషన్ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా

కాకినాడ సిటీ: జిల్లా ఖనిజ ఫౌండేషన్ (డీఎంఎఫ్) కింద మంజూరైన పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా ఖనిజ ఫౌండేషన్ సమావేశం జరిగింది. మైన్స్ అండ్ జియాలజీ డీడీ ఇ.నరసింహారెడ్డితో కలసి డీఎంఎఫ్‌కు సమకూరిన మొత్తం, వివిధ పనులకు చేసిన ఖర్చు, ప్రస్తుతం జరుగుతున్న పనుల్లో పురోగతి, కొత్త పనుల ప్రతిపాదనలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాకినాడ జిల్లా పరిధి తొమ్మిది మండలాల్లో మైనింగ్ కార్యకలాపాలు జరుగుతున్నాయన్నారు. దీనితో ప్రత్యక్షంగా (10 కిలో మీటర్ల పరిధి), పరోక్షంగా (10-25 కిలోమీటర్ల పరిధి) ప్రభావితమవుతున్న గ్రామాలు, ఆవాసాల్లో డీఎంఎఫ్ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో సుమారు రూ. 14 కోట్లతో చేపట్టిన 55 పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు గ్రామీణ నీటి సరఫరా, సర్వశిక్షాభియాన్, రహదారులు, భవనాలు, పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఐసీడీఎస్, తదితర శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాజాగా జరిగిన సమావేశంలో గండేపల్లి మండలం సింగరాయపాలెం ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, కిర్లంపూడి, ప్రత్తిపాడు, రౌతులపూడి, శంఖవరం, ఏలేశ్వరం మండలాల్లో అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలు, శంఖవరం మండలంలోని పలు గ్రామాల్లో గ్రావెల్, బీటీ రోడ్లు తదితరాలకు సంబంధించి మొత్తం రూ.2.62 కోట్లతో 20 పనులకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. ఈ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జెడ్పీ సీఈఓ ఎన్‌వీవీ సత్యనారాయణ, ఆర్అండ్‌బీ ఎస్ఈ హరిప్రసాద్‌బాబు, పంచాయతీరాజ్ ఎస్ఈ ఎం.శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ సూర్యప్రకాశరావు, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరమణి, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తారు విందులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నబాబు. చిత్రంలో కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ సతీష్‌కుమార్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి

కాకినాడ సిటీ: జిల్లాలోని ఉర్దూ పాఠశాలలను నాడు-నేడు కింద అభివృద్ధి చేస్తున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా పేర్కొన్నారు. రంజాన్ మాసం పురస్కరించుకుని సోమవారం సాయంత్రం కాకినాడ మెయిన్‌రోడ్డులోని డీ కన్వెన్షన్ హాల్‌లో జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఇఫ్తారు విందు జరిగింది. కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, కాకినాడ అర్బన్, రూరల్ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కురసాల కన్నబాబు, అదనపు ఎస్పీ శ్రీనివాసు, కౌడా చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృతికా శుక్లా మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఆచారాలను పాటించడం వల్ల త్యాగం, క్రమశిక్షణ అలవడుతుందన్నారు. సహనం, దానగుణం, వినయ, విధేయతలు, ఐక్యత, ఆత్మ విశ్వాసం, ఇలా ఎన్నో మంచి గుణాలు రంజాన్ మాసం పెంపొందిస్తుందన్నారు. ఉర్దూ పాఠశాలలను నాడు-నేడు కింద అభివృద్ధి చేస్తున్నామని, మైనార్టీలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకొని ఎదగాలని ఆకాంక్షించారు. మైనారిటీ కార్పొరేషన్ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి షేక్ ఇమ్రాన్, మైనారిటీ కార్పొరేషన్ ఈడీ ఎం సునీల్‌కుమార్, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ అబ్దుల్ బషీరుద్దీన్, ముస్లిం మత పెద్దలు, మాజీ కార్పొరేటర్లు, మైనారిటీ సంక్షేమశాఖ అధికారులు పాల్గొన్నారు.

వేట నిషేధ భృతి చెల్లింపునకు వివరాల నమోదు

వచ్చేనెలలో వైఎస్సార్ మత్స్యకార భరోసా కింద సహాయం

కాకినాడ రూరల్: చేపల వేటకు విరామ సమయంలో మత్స్యకారులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోంది. వచ్చేనెల రెండో వారంలో వైఎస్సార్ మత్స్యకార భరోసా ద్వారా వేట నిషేధ భృతిగా కుటుంబానికి రూ.10వేలు చొప్పున అందించనుంది. ఇప్పటికే మత్స్యశాఖ కమిషనర్ కన్నబాబు ఆదేశాలతో ఆ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. షెడ్యూల్ ప్రకారం ఒక్క రోజులోనే వేటకు వినియోగించే బోటు పరిశీలించి, ఫిట్‌నెస్ చూడడంతో పాటు మత్స్యకారులను సోమవారం గుర్తించారు. జిల్లా మత్స్యశాఖ అధికారి సత్యనారాయణ పర్యవేక్షణలో తుని నుంచి తాళ్లరేవు వరకు గల ఏడు తీర ప్రాంత మండలాలలో గుర్తింపు ప్రక్రియ పూర్తి చేశారు. ఇందుకు జిల్లాతో పాటు తూర్పుగోదావరి జిల్లాలోని విలేజ్ ఫిషరీష్ అసిస్టెంట్లు, కాకినాడలోని ఎస్ఐఎఫ్‌టీలోని ట్రైనీలను రంగంలోకి దించారు. 85మందితోకూడిన 23 బృందాలు బోట్లను గుర్తించే పనిలో పాల్గొన్నారు. కలాసీలు, మత్స్యకారులను వీరు గుర్తించారు. బోట్‌పై మత్స్యకారుల ఫొటోలను తీసుకున్నారు. 25,821 మందిని గుర్తించారు.

ఈనెలాఖరున జాబితాకు కలెక్టర్ ఆమోదం

మత్స్యశాఖ జేడీ సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ వేట నిషేదం అమలులోకి రావడంతో సముద్రంలో ఉన్న బోట్లు ఒడ్డుకు చేరుకున్నాయన్నారు. సోమవారం మత్స్యకారుల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేశామన్నారు. మేలో ప్రభుత్వం మత్స్యకార భరోసాను అందిస్తుందన్నారు. ఈనెల 18నుంచి డేటా వెరిఫికేషన్ చేసి 20నుంచి వైఎస్సార్ నవ వికాసం పోర్టల్‌లో వివరాలు నమోదు చేస్తామన్నారు. 20వతేదీ నుంచి 24వ తేదీ మధ్య లబ్ధిదారుల ప్రాథమిక జాబితాను గ్రామ, వార్డు సచివాలయాలు వద్ద ప్రదర్శిస్తామన్నారు. 25నుంచి 27వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారు. 30న తుది జబితాను సిద్ధం చేసి కలెక్టర్ ఆమోదం తీసుకుంటామన్నారు. మే 1, 2 తేదీలలో ఈకేవైసీ అప్రూవ్డ్ డేటా సిద్ధమవుతుందన్నారు. అనంతరం ప్రభుత్వ ప్రకటన రాగానే డీబీటీ ద్వారా నేరుగా లబ్ధిదారులకు నిషేధ భృతి జమ అవుతుందని వివరించారు.



కాకినాడ కుంభాభిషేకం వద్ద వైఎస్సార్ మత్స్యకార భరోసా కోసం సోమవారం ఉదయం లబ్ధిదారులు, బోట్లు గుర్తింపు చేపట్టిన మత్స్యశాఖ అధికారులు



వేట నిషేదం ముగియడంతో ఒడ్డుకు చేరి మత్స్యకార భరోసా కోసం నమోదుకు బోట్‌పై వేచి ఉన్న మత్స్యకారులు

వైభవంగా కల్యాణోత్సవాల నిర్వహణ

- వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు ఈఓ చంద్రశేఖర్ అజాద్ విజ్ఞప్తి
- ఏర్పాట్లపై ఉత్సవ సమన్వయ కమిటీ సమావేశం

అన్నవరం: రత్నగిరిపై ఈ నెల 30 నుంచి వచ్చే నెల 6 వరకూ నిర్వహించే సత్యదేవుని కల్యాణ మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వ శాఖల అధికారులు సహకరించాలని దేవస్థానం ఈఓ ఎస్ఎస్ చంద్రశేఖర్ అజాద్ కోరారు. కల్యాణ మహోత్సవాల ఏర్పాట్లపై ప్రభుత్వశాఖలు, దేవస్థానం అధికారుల సమన్వయ కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ప్రధానంగా మే ఒకటో తేదీ రాత్రి జరుగనున్న సత్యదేవుని దివ్య కల్యాణ మహోత్సవానికి చేస్తున్న ఏర్పాట్లను ఈఓ వివరించారు. వివిధ శాఖల అధికారులు తమ వంతు సహాయ సహకారాలు అందించి ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశానికి వివిధ కారణాలతో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్, దేవస్థానం చైర్మన్ ఐవీ రోహిత్, జిల్లా స్థాయి అధికారులు హాజరు కాలేదు. దీంతో వారందరి సమక్షంలో మరోసారి సమావేశం నిర్వహించి ఉత్సవాలకు చేపడుతున్న ఏర్పాట్లపై సమీక్షించాలని నిర్ణయించారు. దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ రమేష్ బాబు, ప్రత్తిపాడు సీఐ కిషోర్ బాబు, ధర్మకర్తల మండలి సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో పోలీసు ఏర్పాట్లను వివరిస్తున్న సీఐ కిషోర్ బాబు

సమావేశంలో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయాలు

- సత్యదేవుని కల్యాణోత్సవాల్లో భాగంగా కొండ దిగువన జరిగే స్వామి, అమ్మవార్ల ఊరేగింపులో డ్రోన్ సాయంతో పూలు జల్లాలని నిర్ణయించారు.

గోటి తలంబ్రాలు

ఈసారి సత్యదేవుని దివ్యకల్యాణానికి గోటి తలంబ్రాలు వినయోగిస్తున్నట్లు ఈఓ తెలిపారు. ఈ తలంబ్రాలను, భక్తులు, మహిళలతో ఒలిపిస్తున్నట్లు చెప్పారు. స్వామివారి కల్యాణానికి డిప్యూటీ సీఎం, రాష్ట్ర దేవదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున కల్యాణ తలంబ్రాలు సమర్పిస్తారని ఈఓ తెలిపారు.

- స్వామివారి ఉత్సవాలు జరిగే వారం రోజుల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ట్రాన్స్‌కో, దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలి.
- ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు.
- పంపాలో ప్రస్తుతం 99 అడుగుల నీటి మట్టం ఉందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. సత్యదేవుని కల్యాణమహోత్సవాలు ముగిసేవరకు నీటి మట్టం అలాగే మెయింటైన్ చేయాలని ఈఓ సూచించారు.

వైన్‌షాపులు బంద్

సత్యదేవుని కల్యాణ మహోత్సవాల ముందు రోజు నుంచి ఉత్సవాలు జరిగే ఏడు రోజులు అన్నవరంలో వైన్ షాపులు బంద్ చేయాలని నిర్ణయించారు. ఎక్సైజ్ శాఖ అధికారులు ఆ మేరకు అంగీకరించారు.

ఫైర్ ఇంజిన్లతో రక్షణ

ఉత్సవాల సమయంలో దేవస్థానంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఫైర్ ఇంజిన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తుని ఫైర్ కార్యాలయ అధికారులు తెలిపారు. దేవస్థానంలోని ఫైర్ యంత్రాలను కూడా పరిశీలించి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ అందజేయాలని ఆదేశించారు.

స్వామివారి వార్షిక కల్యాణం రోజు ఏర్పాట్లు ఇలా..

సత్యదేవుని కల్యాణం జరిగే మే 1న రత్నగిరి మీదకు సాయంత్రం ఆరు గంటల నుంచి ఆటోలను, పెద్ద వాహనాలను అనుమతించకూడదని నిర్ణయించారు. భక్తుల కోసం ఉచితంగా బస్ సర్వీసులు నడపాలని నిర్ణయించారు. చిన్నకారు లను హరిహరసదన్ వద్ద పార్కింగ్ ప్లేస్‌లో నిలిపివేసి అక్కడ నుంచి భక్తులను రత్నగిరికి తీసుకువస్తారు.

- సత్యదేవుని కల్యాణ వేదిక ముందు ప్రత్యక్షంగా, వెనుక వైపు స్క్రీన్ మీద స్వామివారి కల్యాణం వీక్షించేలా ఏర్పాట్లు చేస్తారు. వీవీఐపీ, వీఐపీ, ట్రస్ట్‌బోర్డు సభ్యులు, విలేకర్లు, దేవస్థానం సిబ్బందికి ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేస్తారు.

కట్టుదిట్టమైన భద్రత

ఉత్సవాల్లో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అదనపు పోలీస్ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేయనున్నట్లు ప్రత్తిపాడు సీఐ కిషోర్ బాబు తెలిపారు.

తాగునీటి సరఫరాకు చర్యలు

భక్తులకు మంచినీటి సరఫరాకు తగిన ఏర్పాట్లు చేయాలని ఈఓ ఆదేశించారు.

అంబేడ్కర్ ఫ్లెక్సీల ధ్వంసంపై కేసు

ముమ్మిడివరం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఆదివారం రాత్రి గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. ముమ్మిడివరం పెద్ద వంతెన, మట్టాడి పాలెం, దొమ్మేటివారిపాలెంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ధ్వంసం చేశారని 19వార్డుకు చెందిన అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు చీకురుమిల్లి సాయి ప్రకాష్, గంటి రమేష్, మట్టా శ్రీనివాసరావు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అమలాపురం డీఎస్పీ వై.మాధవరెడ్డి, ముమ్మిడివరం సీఐ ఎన్.కొండయ్య ,ఎస్సై కె.సురేష్‌బాబు సంఘటనా స్థలానికి చేరుకుని ధ్వంసమైన ఫ్లెక్సీలను పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్‌బాబు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ముగ్గురు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం.

ఇక మూల్యాంకనం

- 19 నుంచి 26 వరకు జిల్లా కేంద్రంగా టెన్త్ స్పాట్ వాల్యుయేషన్
- ప్రతి ముగ్గురు ఏఈలకు ఒక సీఈ

రాయవరం: ఈ నెల మూడో తేదీ నుంచి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు శనివారం నిర్వహించిన సోషల్ స్టడీస్‌తో ప్రశాంతంగా ముగిసాయి. దీంతో అధికారులు జవాబు పత్రాల మూల్యాంకనంపై దృష్టి సారించారు. గత విద్యా సంవత్సరంలో ఉమ్మడి జిల్లా కేంద్రం కాకినాడలో జవాబు పత్రాల మూల్యాంకనం చేపట్టగా, ఈ ఏడాది నూతన జిల్లాల్లో స్పాట్ వాల్యుయేషన్‌ను చేపడుతున్నారు. ఇప్పటికే వివిధ జిల్లాల నుంచి వచ్చిన పరీక్ష పేపర్ల కోడింగ్ ప్రక్రియ చేపట్టారు. కాకినాడ జిల్లా కేంద్రమైన పీఆర్ ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో అమలాపురం బాలుర ఉన్నత పాఠశాల, తూర్పుగోదావరి జిల్లా కేంద్రం రాజమహేంద్రవరం హెడ్ పోస్టాఫీసు సమీపంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాట్లు చేశారు. ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు జవాబు పత్రాల మూల్యాంకనం చేపట్టనున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలో 373 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. 77,183 మంది రెగ్యులర్, ప్రైవేట్‌గా పరీక్షలు రాయాల్సి ఉండగా, సరాసరిన 99.48 శాతం విద్యార్థులు హాజరయ్యారు.

5.16 లక్షల జవాబు పత్రాలు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో 5.16 లక్షల పేపర్లను మూల్యాంకనం చేపట్టనున్నారు. ఈ నెల 19 నుంచి 26వ తేదీ వరకు మూల్యాంకన ప్రక్రియను నిర్వహించేందుకు ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేశారు. ఇప్పటికే జవాబు పత్రాలు ఆయా జిల్లాలకు దఫదఫాలుగా వస్తున్నాయి. బయలాజికల్ సైన్స్, సోషల్, ఒకేషనల్, ఓఎస్ఎస్ సబ్జెక్టులకు చెందిన జవాబు పత్రాలు రావాల్సి ఉంది. ఆయా జిల్లాలకు జిల్లా విద్యాశాఖ అధికారులు క్యాంప్ ఆఫీసర్లుగా వ్యవహరిస్తారు. డిప్యూటీ క్యాంప్ ఆఫీసర్లు, అసిస్టెంట్ క్యాంపు ఆఫీసర్లు, చీఫ్ ఎగ్జామినర్లు, అసిస్టెంట్ ఎగ్జామినర్లు, స్పెషల్ అసిస్టెంట్లు జవాబు పత్రాల మూల్యాంకనంలో పాల్గొననున్నారు.



అమలాపురంలో పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రం

సబ్జెక్టుల వారీగా..

పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకన విధులకు ఆయా సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులను నియమిస్తూ ఇప్పటికే ఉత్తర్వులను ఆయా జిల్లాల విద్యాశాఖాధికారులు జారీ చేశారు. స్పాట్ వాల్యుయేషన్ ఉత్తర్వులను సంబంధిత ఉపాధ్యాయులకు అందజేసే ప్రక్రియ దాదాపు ముగిసింది. ఆరు సబ్జెక్టులు, ఒకేషనల్ పరీక్షలు కలిపి మొత్తం ఎనిమిది రోజులు మూల్యాంకనం చేస్తారు.

నిబంధనలు..

మూల్యాంకన విధులకు హాజరయ్యే ఉపాధ్యాయులు సెల్‌ఫోన్, స్మార్ట్‌ఫోన్లు, వైట్నర్, ఎరైజర్ తదితర వస్తువులను మూల్యాంకనం గదిలోకి తీసుకువెళ్లరాదు. ప్రతి రోజు ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు మూల్యాంకనం జరుగుతుంది. మూల్యాంకన సమయంలో ఎటువంటి తప్పిదాలు జరిగినా బాధ్యత వహించాల్సి ఉంటుంది. శిబిరానికి నిర్దేశిత సమయాల్లో హాజరు కాకుంటే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారు.

తూర్పుగోదావరి జిల్లా	
డిప్యూటీ క్యాంప్ ఆఫీసర్లు:	01
స్ట్రాంగ్ రూమ్ ఇన్‌చార్జి:	02
అసిస్టెంట్ క్యాంపు ఆఫీసర్లు:	07
ఏఏసీవోలు:	07
చీఫ్ ఎగ్జామినర్లు:	172
అసిస్టెంట్ ఎగ్జామినర్లు:	489
స్పెషల్ అసిస్టెంట్లు:	174
కాకినాడ జిల్లా	
డిప్యూటీ క్యాంప్ ఆఫీసర్లు:	01
స్ట్రాంగ్ రూమ్ ఇన్‌చార్జి:	01
అసిస్టెంట్ క్యాంపు ఆఫీసర్లు:	06
ఏఏసీవోలు:	07
చీఫ్ ఎగ్జామినర్లు:	228
అసిస్టెంట్ ఎగ్జామినర్లు:	680
స్పెషల్ అసిస్టెంట్లు:	228
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా	
డిప్యూటీ క్యాంప్ ఆఫీసర్లు:	01
స్ట్రాంగ్ రూమ్ ఇన్‌చార్జి:	01
అసిస్టెంట్ క్యాంపు ఆఫీసర్లు:	07
ఏఏసీవోలు:	07
చీఫ్ ఎగ్జామినర్లు:	188
అసిస్టెంట్ ఎగ్జామినర్లు:	606
స్పెషల్ అసిస్టెంట్లు:	250

పొరపాట్లకు తావు లేకుండా



మూల్యాంకన విధులకు నియమితులైనవారు తప్పనిసరిగా విధులకు హాజరు కావాలి. స్పాట్ వాల్యుయేషన్‌లో ఎవ్వరికీ మినహాయింపు ఉండదు.

– జి.నాగమణి,
ఆర్‌జేడీ, పాఠశాల విద్యాశాఖ,
కాకినాడ

'నిబంధనలకు విరుద్ధంగా వాలీబాల్ సంఘం ఎన్నిక'

నాగమల్లితోట జంక్షన్: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వాలీబాల్ సంఘ ఎన్నికలు నియమ నిబంధనలకు విరుద్ధంగా ఆదివారం రాజమహేంద్రవరంలో జరిగాయని, ఈ ఎన్నిక చెల్లదని వాలీబాల్ సంఘ కార్యదర్శి వై.బంగార్రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు రవిరాజు అధ్యక్షతన సంఘ సభ్యులు ఎవరికీ తెలియపరచకుండా, పేపరు ప్రకటన ఇవ్వకుండా ఏకపక్షంగా నిర్వహించి సంఘ సభ్యులు కానివారిని జిల్లా కార్యదర్శిగా నియమించారని పేర్కొన్నారు. కోరం లేకుండా సమావేశం సాగించారన్నారు. గతంలో 2021 సెప్టెంబర్ 26న కూడా సంఘ అధ్యక్షుడు రవిరాజు ఇదే తరహాలో సమావేశం ఏర్పాటు చేసి సభ్యులు కానివారిని కార్యవర్గంలోని తీసుకోవడానికి ప్రయత్నం చేశారన్నారు. అప్పటి ఉపాధ్యక్షుడు మణిరాజు, సంయుక్త కార్యదర్శి ధనరాజు, కార్యదర్శి గణేశ్వరరావు వ్యతిరేకించారని, దీనిని గమనించిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పరిశీలకులు సమావేశం అర్ధంతరంగా ముగించారని బంగార్రాజు పేర్కొన్నారు.

అన్నవరం దేవస్థానంలో ఆన్‌లైన్ సేవలు ప్రారంభం



అన్నవరం దేవస్థానం

అన్నవరం: స్థానిక వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో సోమవారం నుంచి అన్ని రకాల సేవలకు ఆన్‌లైన్ సర్వీస్ ప్రారంభించినట్లు దేవస్థానం ఈఓ ఎస్ఎస్ చంద్రశేఖర్ అజాద్ తెలిపారు. స్వామివారి దర్శనం, వ్రతాల టిక్కెట్లు, కల్యాణం, గదుల రిజర్వేషన్, ప్రసాదాలు అన్నీ ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. www.aptemp er.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ సేవలు పొందవచ్చునని చెప్పారు.

రేపు 'తిరుమల'లో అవగాహన సదస్సు

రాజమహేంద్రవరం రూరల్: రాజమహేంద్రవరంలోని తిరుమల విద్యాసంస్థల ప్రాంగణంలో ఈ నెల 19వ తేదీ ఉదయం 10.00 గంటలకు పదో తరగతి పూర్తిచేసుకున్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు జేఈఈ (మెయిన్స్), జేఈఈ (అడ్వాన్స్‌డ్), నీట్ పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహిస్తారు. ఈ మేరకు తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో 10వ తరగతి తరువాత చేరబోయే వివిధ కోర్సుల గురించి, ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ పోటీ పరీక్షలకు ఏవిధంగా సన్నద్ధంగా ఉండాలో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు తెలియజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వినియోగించుకోవాలని నున్న తిరుమలరావు తెలిపారు.

జైలు పక్షులే తోడు దొంగలు

- పట్టుబడ్డ ఇద్దరిపై 85 పాత కేసులు
- కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల్లో వరుస దొంగతనాలు
- 16 చోరీల్లో రూ.44 లక్షల విలువైన సొత్తు స్వాధీనం

కాకినాడ క్రైం: కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగల్ని పోలీసులు అరెస్టు చేశారు. పాత నేరస్తులైన వారిద్దరిపై ఏకంగా 85 కేసులు ఉండడం పోలీసుల్నే అవాక్కయేలా చేసింది. వీరు ఒకరికొకరు జైల్లోనే పరిచయం అయి వారి నేర సామ్రాజ్యాన్ని విస్తరించాలనుకున్నారు. పలుమార్లు పోలీసుల కళ్లు గప్పి తప్పించుకున్నా, ఈసారి మాత్రం వారి ఆట సాగలేదు. తాజాగా 16 చోరీల్లో రూ.44 లక్షల విలువైన సొత్తు దోచేసి పట్టుబడ్డారు. వీరి జిత్తులమారి తెలివితేటల్ని పసిగట్టిన పోలీసులు ఈసారి మాత్రం కట్టుదిట్టంగా వ్యవహరించారు. వివరాలను జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ సోమవారం కాకినాడలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కాకినాడ జిల్లా కాజులూరు మండలానికి చెందిన 36 ఏళ్ల షేక్ అజీజ్ అలియాస్ నాని రాజమహేంద్రవరంలోని బొమ్మూరు వద్ద నివాసం ఉంటున్నాడు. కొత్తపేటకు చెందిన 30 ఏళ్ల యడ్ల ఉమా సూర్యవెంకటరాకేష్‌తో కలిసి నాని ఇరు జిల్లాల పరిధిలో వరుస దొంగతనాలు చేస్తున్నాడు. వీరిద్దరికీ గతంలో జైల్‌లోనే పరిచయం అయింది. గడచిన ఆరు నెలల వ్యవధిలో వీరిద్దరూ గండేపల్లి పీఎస్ పరిధిలో 186 గ్రాముల బంగారం, 7,950 గ్రాముల వెండి ఆభరణాలను దొంగిలించారు. ఈ నేరంలో ఆరు కేసులు నమోదు చేశారు. అన్నవరం, ఏలేశ్వరం పీఎస్‌ల పరిధిలో 115 గ్రాముల బంగారం, 500 గ్రాముల వెండి దోచేయగా రెండు స్టేషన్లలో మూడు కేసులు నమోదయ్యాయి. పిఠాపురం రూరల్ పీఎస్‌లో 34 గ్రాముల బంగారం, 400 గ్రాముల వెండి దొంగిలించగా రెండు కేసులు నమోదు చేశారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి పీఎస్ పరిధిలో 115 గ్రాముల బంగారం, 3 కిలోల వెండి, గండేపల్లి పీఎస్ పరిధిలో విదేశీ మారకం ద్రవ్యం 80 నోట్లు, 157 నాణేలు దొంగిలించిన నేరంలో మరో మూడు కేసులు నమోదయ్యాయి. వీరి దొంతనాలను నిలువరించి తీరాలని నిర్ణయించుకున్న పోలీసులు పక్కా ప్రణాళికతో వ్యూహ రచన చేశారు. ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ శ్రీనివాస్ పర్యవేక్షణలో పెద్దాపురం డీఎస్పీ సుంకర మురళీమోహన్ నేతృత్వంలో జగ్గంపేట సీఐ సూర్య అప్పారావు, గండేపల్లి ఎస్ఐ వై.గణేష్‌కుమార్‌ల బృందం కీలకంగా వ్యవహరించింది. ఎట్టకేలకు ఇద్దరినీ గండేపల్లి మండలం, జెడ్ రాగంపేట గ్రామ శివారులో సోమవారం ఉదయం పట్టుకున్నట్లు ఎస్పీ తెలిపారు. నిందితుల నుంచి 450 గ్రాముల బంగారం, 11.85 కిలోల వెండి, 80 నోట్లు, 157 నాణేల విదేశీ మారక ద్రవ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.44.07 లక్షలని ఎస్పీ తెలిపారు. నిందితులిద్దర్నీ అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.



స్వాధీనం చేసుకున్న సొత్తును మీడియాకు చూపుతున్న ఎస్పీ

ఇతర కేసుల్లో నిందితుల అరెస్ట్

జగ్గంపేట పీఎస్ పరిధిలో దొంగతనాలు చేస్తున్న పారిపల్లి దుర్గ అనే అనకాపల్లి జిల్లా కృష్ణాపురం గ్రామ మహిళను అదుపులోకి తీసుకొని విచారించి, బస్టాండ్‌లో చోరీకి గురైన 56 గ్రాముల బంగారాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితురాలిని అరెస్టు చేశామన్నారు. సామర్లకోట పరిధిలో కారు డిక్కీ నుంచి రూ.9.9 లక్షల విలువైన సొత్తును దొంగిలించిన చిత్తూరు జిల్లాకు చెందిన కుంచవోలు సుబ్రహ్మణ్యంను అరెస్టు చేశామని ఎస్పీ అన్నారు. నిందితులను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన అదనపు ఎస్పీ, పెద్దాపురం డీఎస్పీ, జగ్గంపేట సీఐ, గండేపల్లి ఎస్ఐలతో పాటు కాకినాడ సీసీఎస్ డీఎస్పీ రాంబాబు, ఎస్‌బీ డీఎస్పీ అంబికా ప్రసాద్‌ను ఎస్పీ అభినందించారు.

క్రైం కార్నర్..

లైంగిక దాడి కేసులో బాబాయికి 10 ఏళ్ల జైలు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): బాలికను లైంగిక దాడి ఘటనలో సొంత బాబాయికి పదేళ్ల జైలు శిక్ష విధిస్తూ ఉమ్మడి జిల్లా పోక్సో స్పెషల్ కోర్టు జడ్జి ఎల్.వెంకటేశ్వరరావు సోమవారం తీర్పునిచ్చారు. వివరాల్లోకెళితే...2019 మార్చి 15న వీరభద్రపురం ప్రాంతానికి చెందిన పాట్నూరి సత్తిరాజు తనకు కుమార్తె వరుస అయిన ఎనిమిది సంవత్సరాల బాలికను ఎవరూ లేని సమయంలో చాక్లెట్లు ఇస్తానని చెప్పి ఆమె ఇంటిలోకి తీసుకెళ్లాడు. ఆ బాలికపై పలుమార్లు లైంగిక దాడి చేశాడు. జరిగిన ఘటనపై బాలిక తల్లిదండ్రులు ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ అనంతరం నిజనిర్ధారణ కావడంతో న్యాయమూర్తి నిందితునికి జైలు శిక్షతో పాటు రూ.2 వేలు జరిమానా విధించారు. బాధితుల తరఫున పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీతాని శ్రీనివాసరావు వాదనలు వినిపించారు. కేసుకు సంబంధించి కోర్టుకు పలు ఆధారాలను అందజేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ సుధీర్‌కుమార్ రెడ్డి అభినందించారు.

విద్యుత్ మోటార్ల చోరీ కేసుల్లో ముగ్గురి అరెస్టు



నిందితులు, స్వాధీనం చేసుకున్న విద్యుత్ మోటార్లు

అల్లవరం: మండలంలోని అల్లవరం, మొగళ్లమూరు, అమలాపురం టౌన్ పరిసరాల్లో విద్యుత్ మోటార్ల చోరీకి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను ఎస్సై శ్రీను నాయక్ అరెస్టు చేశారు. ఆక్వా చెరువుల వద్ద ఎవరూ లేని సమయం చూసి విద్యుత్ మోటార్లను దొంగలించడం, వాటిని అమ్మి సొమ్ము చేసుకోవడం తాడి రమేష్, కన్నెపాముల బాబు రమేష్, ముమ్మిడివరపు శ్రీను అలవాటుగా చేసుకున్నారని ఎస్సై తెలిపారు. వీరు 11 విద్యుత్ మోటార్లను చోరీ చేసి అమ్మడానికి సిద్ధం చేయగా దాడి చేసి పట్టుకున్నామని తెలిపారు. వారి నుంచి విద్యుత్ మోటార్లను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపామని ఎస్సై తెలిపారు.

రత్నగిరికి మూడో ఘాట్‌రోడ్డు



ఈఓ చంద్రశేఖర్ అజాద్

అన్నవరం: శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానానికి త్వరలో మూడో ఘాట్‌రోడ్డు నిర్మించనున్నట్లు దేవస్థానం ఈఓ ఎస్ఎస్ చంద్రశేఖర్ అజాద్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సత్యగిరిపై శివసదన్ నుంచి గిరి ప్రదక్షిణ రోడ్డు వరకు ఈ ఘాట్‌రోడ్డు నిర్మించనున్నట్లు తెలిపారు. దీనివల్ల సత్యగిరి సత్రాలలో బస చేసే భక్తులు స్వామివారి వ్రతం, దర్శనం అనంతరం తమ వాహనాలలో ఈ ఘాట్‌రోడ్డు నుంచి గిరి ప్రదక్షిణ రోడ్డు మీదుగా బెండపూడి సమీపంలోని జాతీయ రహదారికి చేరుకోవచ్చని తెలిపారు. దీనివల్ల రెండో ఘాట్‌రోడ్డులో వాహనాల ట్రాఫిక్ చాలా వరకు తగ్గుతుందని ఈఓ వివరించారు.

నమూనా ఆలయానికి ప్రతిపాదనలు

రూ.4.60 కోట్ల వ్యయంతో జాతీయ రహదారిపై దేవస్థానానికి గల 75 సెంట్ల స్థలంలో స్వామివారి నమూనా ఆలయం, ప్రసాదం కౌంటర్, షాపింగ్ కాంప్లెక్స్, టాయిలెట్స్ బ్లాక్ నిర్మించడానికి దేవదాయశాఖ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపించినట్టు ఈఓ తెలిపారు. వాహనాల తనిఖీలలో భాగంగా త్వరలో రత్నగిరికి వెళ్లే వాహనాలన్నీ ఈఓ క్వార్టర్స్ పక్కన గల గేటు ద్వారా దేవస్థానం కళాశాల మైదానంలోకి వెళ్లేలా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అక్కడ వాహనాలను తనిఖీ చేశాక అప్పుడు రత్నగిరికి చేరుకుంటాయన్నారు. ప్రస్తుతం టోల్‌గేట్ వద్ద వాహనాల తనిఖీ వల్ల ఎక్కువ సంఖ్యలో వాహనాలు రోడ్డు మీద నిలిచిపోవల్సి వస్తోందన్నారు. త్వరలోనే కళాశాల మైదానంలో వాహనాల రాకపోకలకు వీలుగా రోడ్డు నిర్మించనున్నట్లు తెలిపారు.

సత్యగిరిపై ఉచిత వివాహ మంటపాల సమీపంలో భక్తుల కోసం 60 అడుగుల పొడవు, 20 అడుగుల వెడల్పున షెడ్డు నిర్మించనున్నట్టు తెలిపారు. ఆ షెడ్డుకు సమీపంలోనే టాయిలెట్స్ సముదాయం నిర్మిస్తామన్నారు. రత్నగిరి పై వివాహాలు చేసుకునే భక్తులు సింగిల్ విండో ద్వారా గదులు, పెళ్లి మంటపం, భోజనాలు, పురోహితుడు, బాజా భజంత్రీలు అన్నీ దేవస్థానమే కాంట్రాక్టర్ల ద్వారా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వసతి గదుల కేటాయింపు కోసం చెకిన్, చెకౌట్ సమయంలో కుడి బొటనవ్రేలి ముద్ర వేసేలా నిబంధనలు మార్చామన్నారు.

ఉపాధ్యాయుడి తీరుపై విచారణ



వేగేశ్వరపురం పాఠశాలలో విచారణ చేస్తున్న డీవైఈఓ రామన్న దొర, ఎంఈఓ తదితరులు

తాళ్లపూడి: విద్యార్థుల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు ఉపాధ్యాయుడి తీరుపై విచారణ చేసి, నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని డీవైఈఓ రామన్నదొర అన్నారు. విద్యార్థులతో అసభ్యంగా వ్యవహరిస్తున్నరనే ఆరోపణపై వేగేశ్వరపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొయ్యలగూడెం డీవైఈఓ రామన్నదొర సోమవారం విద్యార్థులను, ఉపాధ్యాయులను విచారించారు. దీనిపై డీవైఈఓ మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలోని బయాలజీ ఉపాధ్యాయుడు గోపి బాలికలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్టు స్పందనలో ఫిర్యాదు చేశారని, ఈ విషయం పత్రికల్లో కూడా ప్రచురితమైందన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేశామని, ఈ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. మరో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిపై వచ్చిన ఆరోపణలపై ఎంఈవో స్థాయి అధికారితో విచారణ చేస్తామన్నారు. ఆయన వెంట పాఠశాల హెచ్ఎం, ఎంఈవో కె.వివేకానంద తదితరులున్నారు.

ఉరి వేసుకుని ఆత్మహత్య



ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన మహాలక్ష్మి

తాళ్లరేవు: కోరంగి పంచాయతీ పెదబొడ్డు వెంకటాయపాలెం గ్రామానికి చెందిన అంకాడి మహాలక్ష్మి(37) ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు కోరంగి ఎస్సై పి.శ్రీనివాసకుమార్ తెలిపారు. ఆదివారం రాత్రి మహాలక్ష్మి ఇంట్లో దూలానికి ఉరివేసుకుని మృతి చెందాడన్నారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల సహకారంతో దహన సంస్కారాలు చేసేందుకు ప్రయత్నించారు. తమ అన్నయ్య మృతి విషయాన్ని తమకు తెలియజేయకుండా దహన సంస్కారాలు చేస్తున్నారని కాకినాడ జగన్నాథపురానికి చెందిన మృతుడు సోదరి ఇల్లంగి లక్ష్మి అడ్డుకోవడంతోపాటు కోరంగి పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఎస్సై శ్రీనివాసకుమార్ హుటాహుటిన తన బృందంతో శ్మశానవాటికకు వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, కాకినాడ ప్రభుత్వాస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED LECTURERS
★ Maths ★ Physics
★ Chemistry ★ Bio Chemistry
★ Commerce ★ Management
★ Comp. Science ★ Sanskrit
Interested candidates may contact with bio-data and relavant xerox copy's of certificates
RAJAMAHENDRI JUNIOR DEGREE & PG COLLEGE FOR WOMEN
Backside Street of South India Shopping Mall, Nr. Gokavaram Bus Stand, RAJAHMUNDRY

SRI MAHATHI EM SCHOOL
Shivalayam Street, Katavaram, Seethanagaram Mandal, Near RJY
WALK-IN-INTERVIEW
A New Educational Trend setter school invite potential candidates for Teaching & Administration
1) IIT/NEET Foundation : Maths, Phy, Che, Bio
2) High School Teachers - All Subjects
3) Primary Teachers - All Subjects
4) Spo-English Trainer / PET / Incharges
★ Freshers / Experienced can apply with certificates
★ Salary - No Limit for deserving candidates
★ For selected candidates - Transport will provide (10 km from RJY)
Ph.No. 7382261344, 9912693106
Whatsapps 9177072770, 9553097709
E-mail: srimahathi.katavaram@gmail.com

ఉద్యోగ అవకాశములు
విక్టరి బజార్స్ సూపర్ మార్కెట్
బొమ్మూరు షాపులో సేల్స్ గరల్స్, సేల్స్ బాయ్స్‌గా వర్క్ చేయుటకు ఆసక్తిగల అభ్యర్థులు సంప్రదించండి. విద్యార్హత ఇంటర్/ ఎస్.ఎస్.సి మరియు కంప్యూటర్ నాలెడ్జి కలిగి ఉండాలి. జీతం రూ.10,000/- మరియు ఎమ్.బి.ఎ. తత్సమాన డిగ్రీ ఉత్తీర్ణత కలవారు. "మేనేజర్" పోస్టులకు సంప్రదించండి.
సెల్: 81256 92813, 93487 22223

WE ARE HIRING
PHYSICAL EDUCATION TRAINERS (P.E.Ts)
(MALE & FEMALE) For the Academic Year 2023-24
Details of Recruitment
Date of Written Test & Time: 22nd & 23rd April from 9:00 AM to 5:00 PM
ATTRACTIVE SALARY FOR THE DESERVING CANDIDATES
Candidates can attend Written Test at your nearest branch.
ADITYA SCHOOLS
PITHAPURAM (Near Raja Fort) 7658916668 | AMALAPURAM (Kamanagarugu) 8686026667 | AMALAPURAM (Gollagudem) 9493654050 | PEDDAPURAM (Sudha Colony) 7997826663

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate
REAL ESTATE
■ కాకినాడ భానుగుడి, 80 అ॥లు మిలటరీ రోడ్డులో దక్షిణం, స్మార్ట్‌సిటి 80 అ॥లు E/F కమర్షియల్ స్థలములు అమ్మకం. సురేష్ నగర్, వాకలపూడి, ఉప్పాడ బీచ్ రోడ్డులో DTCP స్థలములు కలవు. Cont: P.A. స్వామి. ✆ : 98481 07949 [R-07]

PLOT FOR SALE
■ రాజోలు తాలూకా మామిడికుదురు మండలం కొమరాడ గ్రామం నందు 13.25 సెంట్లు తూర్పు, ఉత్తర ఫేసింగ్ గల స్థలం అమ్మకమునకు కలదు. ✆ : 63002 98197 [R-1188237]
■ రాజమండ్రి దివాన్ చెరువు '81' గ॥ E/F స్థలము 5 లక్షలు మాత్రమే. DTCP అప్రూవ్డ్ 128 గ॥ స్థలములు సులభ వాయిదా పద్ధతిలో అమ్మకం. ఫోన్ : 95737 07178, 98493 74675 [V-1836]

Services
■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 S [R-5735]

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 99 12 72 1888 [B-1193785]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-781967]

Wanted
■ హృదయాలయం మానసిక దివ్యాంగుల ఆశ్రమం నిడదవోలు, శంకరాపురంలో, జీతంకు పనిచేయుటకు సేవా భావం గల వంట చేయువారు, సహాయకులు, వార్డెన్లు, ఆయాలు, డ్రైవర్ కావలెను.సంప్ర: 94409 42148, 94418 78084 [P-59]
■ హైదరాబాద్‌లోని అష్టా హోంకేర్‌లో వృద్ధులను చూసుకోవడానికి 21-45 వయసు గల M/F Ceretakers కావలెను.జీతం:16-18వేలు, భోజనం, వసతి, ఇన్సూరెన్స్ గలవు. +91 63008 13664 [G-537]
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని ₹3500/- సంపాదించుకోండి. వాట్సాప్ కాల్ చేయండి. 95736 33520, 90596 33520 [M-1190671]
■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 16K-18K, విజయవాడ ఫోన్ : 9640528899, 9640648899 [HA-57]
■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను.ఆయా,వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP. Dr. Q.5th- డిగ్రీ, 10-30వేలు జీతం. భో+రూం ఫ్రీ. Hyd. 7993583999 [HA-46]
■ రాజమండ్రి (Flipkart) లోకల్ నందు పనిచేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, D.L., మస్ట్. ఫోన్ : 63053 72677, 97052 33335 [HA-58]
■ అర్హత గల వెల్డర్స్, కట్టర్, గ్రైండర్, రిగ్గర్ మరియు హెల్పర్స్ కొచ్చిన్‌లో పనిచేయుటకు కావలెను. మంచి వేతనం, ఉచిత భోజనం+వసతి కలదు. సంప్రదించండి. ఫోన్ : 85008 00542 [HA-62]

■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటి వద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000 వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర॥ 8019995348 [G-785742]
■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-785852]
■ రాజమండ్రిలో ప్రముఖ ఫైనాన్స్ ఆఫీసు నందు పనిచేయుటకు బ్యాంకింగ్‌రంగంలో అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్స్ (జీతం : 15,000) రికవరీ మేనేజర్స్ (జీతం: 18,000) కావలెను. ✆ : 91002 33999 [R-5667]
■ పైడా కాలేజీలో పనిచేయుటకు Tele-Callers, Student Counsellors కావలెను. జీతం: 10000- 15000. వివరాలకు ఫోన్ నెం. 7382315999, 7382456539. [HA 00434]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలను చదివి, వాటిని నిశితంగా పరిశీలించి పెదవ ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా జైయమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయవద్దు. డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
మత్స్యశాఖ

పెద్దాపురం పురపాలక సంఘం
ఇంజనీరింగ్ విభాగం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
ఆర్.ఒ.సి.నెం.147/2022-ఇ1 తేది : 17-04-2023
పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో గడిచిన గడువుకు మన ప్రభుత్వం నిధులతో 13 పనులు, 15వ ఆర్థిక సంఘం 2020-21 & 2021-22 నిధులతో 23 పనులు మరియు సాధారణ నిధులతో 7 పనులు మొత్తం రూ.1,58,67,932/-లతో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరడమైనది.
(34 పనులకు)
బిడ్ డాక్యుమెంట్ లభ్యత (ఆన్‌లైన్) :
ది. 13-04-2023 తేదీ సాయంత్రం 8-00 గం.ల నుండి
బిడ్ దాఖలు ముగింపు తేది :
ది. 24-04-2023 తేదీ సాయంత్రం 5-00 గం.ల వరకు మరియు
(9 పనులకు)
బిడ్ డాక్యుమెంట్ లభ్యత (ఆన్‌లైన్): ది.15-04-2023 తేదీ సాయంత్రం 8-00 గం.ల నుండి
బిడ్ దాఖలు ముగింపు తేది : ది. 25-04-2023 తేదీ సాయంత్రం 5-00 గం.ల వరకు
ఇతర వివరములు : www.tender.apeprocurement.gov.in
Phone No's : 98499 05811, 98499 07062
కమిషనర్, పెద్దాపురం పురపాలక సంఘం

Municipal Corportation :: Rajamahendravaram
Engineering Section : e-procurement Tender Notice
NIT No.635/MCR/SDF/2022-23 Dt : 17-04-2023
Online tenders are invited from the eligible contractors on e-procurement for 1 work for with an Estimated Contract Value of Rs. 2,55,72,366/-

Providing Eat Street & Pedestranization at Kotilingala ghat duly relocating to Kambala Cheruvu Rajamahendravaram Andhra Pradesh (Under Special Development Funds) (Re-Call)	Rs. 2,55,72,366/-

1) Tenders can be downloaded. The tender schdules for the above works will be available from 18-04-2023 at 11-09am onwards. 2) Last date of time of receipt of tenders on or before dt. 27-04-2023 upto 2-00 PM
2) Further details can be seen at 'e'-procurement website www.apeprocurement.gov.in & https://tender.apeprocurement.gov.in
Sd/- K.DINESH KUMAR, IAS
Commissioner, Municipal Corporation, Rajamahendravaram